విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం,
04.06. 2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily

# అందాల రాశి అల్టిమేట్ షో



ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా ఈ మధ్య కాలంలో కోలీవుడ్ మరియు బాలీవుడ్ లో కూడా వరుస సినిమాలు చేస్తుంది. తాజాగా ఈమె నటించిన తమిళ చిత్రం అరణ్మనై 4 ఏకంగా వంద కోట్లకు పైగా వసూలు చేయడంతో ఈ అమ్మడి క్రేజ్ మరింతగా పెరిగింది. టాలీవుడ్ తో పోల్చితే తమిళనాట ఈ అమ్మడికి ఆఫర్లు ఎక్కువ వస్తున్నాయి. వరుస సినిమాలతో బిజీ బిజీ గా ఉన్న రాశి ఖన్నా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించడం మరియు వార్తల్లో నిలవడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటో షూట్ ను షేర్ చేసింది. బ్లాక్ డ్రెస్ లో క్లీవేజ్ షో తో పాటు నడుము అందాలను చూపిస్తూ డార్క్ షేడ్ ఫోటోలను షేర్ చేసిన రాశి ఖన్నా అందాలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ స్థాయి అందం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు ఇంతటి అందగత్తెకు టాలీవుడ్ లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాకపోవడం దారుణం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా టాలీవుడ్ స్టార్ హీరోలు ఈమె ను పట్టించుకోవాలని వారు కోరుకుంటున్నారు. రాశి ఖన్నా అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతాయి. ఈ ఫోటోలు కూడా అంతకు మించి అన్నట్లుగా నెట్టింట సందడి చేస్తున్నాయి. బాలీవుడ్ లో ఈ స్థాయి లో అందాల ప్రదర్శణ చేస్తే మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న భజే వాయు వేగం

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన "భజే వాయు వేగం" సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. ఈ సినిమాకు రోజు రోజుకూ కలెక్షన్స్ పెరుగుతూ వస్తున్నాయి. మొదటి రోజుతో పోల్చితో రెండో రోజు మూడో రోజు వసూళ్లు పెరిగాయి. "భజే వాయు వేగం" థియేటర్స్ లో ఆడియెన్స్ సందడి కనిపిస్తోంది. మంచి డ్రామా, ఎమోషన్, యాక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయి. గత వారం రిలీజైన చిత్రాల్లో "భజే వాయు వేగం" బాక్సాఫీస్ లీడ్ తీసుకుంటోంది. ఇప్పుడున్న కలెక్షన్స్ ట్రెండ్ చూస్తుంటే ఫస్ట్ వీక్ "భజే వాయు వేగం" సినిమాకు అంచనాలను మించిన కలెక్షన్స్ వస్తాయని మూవీ టీమ్ ఎక్స్ పెక్ట్ చేస్తోంది. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.



## ధూం ధాం నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "ధూం ధాం" సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ మల్లెపూల టాక్సీ ప్రోమో రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఫుల్ లిరికల్ వీడియోను ఈ నెల 5వ తేదీన ఉదయం 9.18 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు. మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ క్యాచీ బీట్ తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్ గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది.



# 21న ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఈ మధ్యకాలంలో ఎక్కువగా యూత్ ఆడియన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలు తెరకెక్కించడానికి ఆసక్తి చూపుతున్నారు ఈ తరం దర్శకనిర్మాతలు. ఈ క్రమంలో ఓ యదార్థ సంఘటన ఆధారంగా చేసుకుని ఒక సినిమాని ఎంతో ఆసక్తికరంగా మలిచారు డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం. ఆ సినిమాకి 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు 500143 టైటిల్ ఫిక్స్ చేసి యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేసుకుని ఇప్పుడు రిలీజ్ కి రెడీ అయింది. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ అన్ని హంగులు జోడించి రూపొందించిన ఈ సినిమాకు శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు. ఇంటర్మీడియట్ టీనేజ్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' సినిమాలో ప్రణవ్ ప్రీతం, షాజ్ఞ శ్రీ వేణున్, రామ్ పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ, శ్రీమునిచంద్ర, మండపేట మల్లిక జాగుల ముఖ్యపాత్రల్లో నటించారు. ఇక ప్రమోషన్స్ లో భాగంగా ఈ సినిమా రిలీజ్ డేట్ ని అధికారికంగా ప్రకటించారు. ఈనెల 21వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నిర్మాత మాట్లాడుతూ ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ శంకర్ పిక్చర్స్, సినిమా ని ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు రిలీస్ చేసిన టీసర్, మరియు రెండు పాటలు ట్రెండ్ అవుతున్నాయి, మా సినిమా ఖచ్చితంగా యూత్ ని ఎట్రాక్ట్ చేస్తుందని, కలెక్షన్ల వర్షం కురిపిస్తుందని నమ్ముతున్నాం అన్నారు.



## చరణ్ అంటే ఎందుకు ఇష్టం...!

ఉప్పెన సినిమా తో తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ అమ్మడు తెలుగు లో ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసిన ఈ అమ్మడు ఈ మధ్య కాస్త స్లో అయిన విషయం తెల్సిందే. తాజాగా ఈమె యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి మనమే అనే విభిన్నమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యింది. ఈ వారంలో విడుదల అవ్వబోతున్న మనమే సినిమా ప్రమోషన్ కోసం కృతి శెట్టి మీడియా ముందుకు వచ్చింది. ఆ సమయంలో సినిమా గురించి పలు విషయాలను చెప్పుకొచ్చిన కృతి శెట్టి తన వ్యక్తిగత విషయాలను గురించి కూడా మాట్లాడటం జరిగింది. గతంలో పలు సార్లు రామ్ చరణ్ అంటే నాకు విపరీతమైన అభిమానం అంటూ చెప్పుకొచ్చిన కృతి శెట్టి మరోసారి అదే విషయాన్ని చెప్పుకొచ్చింది. చరణ్ అంటే తనకు ఎందుకు అభిమానం అనే విషయమై స్పందిస్తూ... రామ్ చరణ్ గొప్ప పెర్ఫార్మర్. నేను ఉప్పెన సినిమాలో చేస్తున్న సమయంలో రంగస్థలం సినిమా ను చూశాను. ఆ సినిమాలో చరణ్ గారి నటన చూసి షాక్ అయ్యాను. ఆయన గొప్ప నటుడు అనే అభిప్రాయం ఏర్పడింది. ఆయన డెడికేషన్ గురించి నేను చాలా సార్లు విన్నాను. నిజ జీవితంలో కూడా గొప్ప వ్యక్తిగా, మంచి మనిషిగా, మంచి స్నేహితుడిగా రామ్ చరణ్ గురించి విన్నాను. అందుకే ఆయన అంటే నాకు అమితమైన అభిమానం అని, ఆయనతో నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను అంది. నా జీవితంలో రామ్ చరణ్ గారితో నటించడం అనేది అద్భుత క్షణం. అలాంటి ఒక సమయం నా జీవితం వస్తుందని నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అన్నట్లుగా మరో ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. మరి కృతికి చరణ్ నుంచి పిలుపు వచ్చేనా అనేది చూడాలి.

## శ్రీ పాద క్రియేషన్స్ బ్యానర్ రెండో చిత్రంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్




శ్రీ పాద క్రియేషన్స్ పతకం పై జగదీష్ కె కె దర్శకత్వంలో డాక్టర్ శ్రీనివాస్ కిషన్ ఆనాపు, డాక్టర్ రాజనీకాంత్ ఎస్, సన్నీ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఒక సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్. ఈ చిత్రం గురించి మరిన్ని విషయాలు జూన్ 9న తెలియజేయుచున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ కిషన్ గారు మాట్లాడుతూ 2021 లో మా మొదటి సినిమా "కనబడుటలేదు" విడుదలై మూడు సంవత్సరాలు అయ్యింది, ఆ చిత్రం మంచి విజయాన్ని అందించింది. ఇప్పుడు నా మిత్రులు డాక్టర్ రాజనీకాంత్ ఎస్, సన్నీ బన్సల్ తో కలిసి మంచి సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ ని నిర్మిస్తున్నాము. మంచి కథ, కథనం తో మా చిత్రాని నిర్మిస్తున్నాము. 2022 లో చింతపల్లి అడవులు మరియు లంబసింగి లోని అందమైన లొకేషన్స్ లో అక్టోబర్, నవంబర్ మరియు డిసెంబర్ మాసల్లో చల్లటి వాతావరణంలో ప్రకృతి అందాలలో మా చిత్రాని చిత్రికరించము. సంగీత దర్శకుడు వంశీ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మా చిత్రానికి ఊపిరి పోసింది. పాటలు చాలా అద్భుతంగా వచ్చాయి, రాహుల్ సిప్లిగంజ్, శాండీలియ మరియు హరి చరణ్ పాటలు హై లైట్ గా నిలుస్తాయి. సినిమా చాలా బాగా వస్తుంది, ప్రేక్షకులకి ఖచ్చితంగా నచ్చుతుంది" అని తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.